# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
**తేది : 28 జూలై, 2018.**

## ప్రత్యేకహోదా కోసం ఆత్మహత్య చేసుకున్న సుధాకర్ మృతికి సంతాపం

ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆత్మహత్య చేసుకున్న చిత్తూరు జిల్లా మదనపల్లెకు చెందిన చేనేత కార్మికుడు సుధాకర్ మృతికి సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ సంతాపం తెలియజేస్తున్నది. అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తుంది. ప్రత్యేకహోదా ఉద్యమం కోసం ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమైన విషయం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రజల మనోభావాలకు విలువ ఇవ్వకుండా తమ రాజకీయ విధానాలకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఇటువంటి భావోద్వేగాలు తీవ్రమవుతున్నాయి. ప్రత్యేకహోదా సాధించేందుకు మనోధైర్యంతో పోరాడాలని, ఆవేశాలతో ఆత్మహత్యలకు పాల్పడవద్దని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. మరణించిన సుధాకర్ కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం రాష్ట్ర ప్రజల మనోభావాలను సుధాకర్ ఆత్మహత్య ప్రతిబింబిస్తున్నది. ప్రత్యేకహోదా, విభజన హామీల సాధన కొరకు పోరాటాలు కొనసాగించాలని కోరుతున్నాము. అఖిలపక్షం పిలుపిచ్చిన రేపటి మదనపల్లె బంద్‌కు సిపిఐ(యం) రాష్ట్రకమిటీ సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి